జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 10 | జూన్ | 2025 ◆ పేజీలు : 5




# అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఎమ్మెల్యే రాగమయి.

- ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి జూన్09 (ప్రజాజ్యోతి ):** అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం పట్టణంలోని 6వ వార్డులో ఇటీవల మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు కు ఆమె శంకుస్థాపనలు చేశారు. ముందుగా లబ్ధిదారుల దగ్గరకు వెళ్లి పూజలు చేసి, అనంతరం గడ్డపార పట్టుకొని ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇష్టపూర్తిగా కాంగ్రెస్ పార్టీని ఎన్నుకున్నారని, ప్రజలు సంక్షేమం,

మిగతా 2 లో...






# పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ నూతన మహిళా సంఘాల ఏర్పాటు

- రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క)
- నవంబర్ నాటికి మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
- పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి
- సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి
- జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి
- బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రపంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సిఎస్ కే. రామ కృష్ణారావుతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ★ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి, ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో

మిగతా 2 లో...




# వచ్చే బడ్జెట్లో జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు

**సమ సమాజ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**ప్రజల ఎజెండానే చట్టంగా చేసి పరిపాలన సాగిస్తున్నాం**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక వచ్చే బడ్జెట్లో రాష్ట్రంలోని జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అవకాశాలు పెరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి సమ సమాజం స్థాపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల ఎజెండానే చట్టంగా చేసి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అన్నారు.ఎన్నికల ముందు చెప్పినట్టుగా అధికారంలోకి రాగానే బీసీ కుల గణన చేసి వారు జనాభాలో 56 శాతం ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పింది, స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపామని ఇది ఇందిరమ్మ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని డిప్యూటీ సీఎం తెలిపారు.తెలంగాణ మోడల్ దేశవ్యాప్తంగా జరగాలి అని రాహుల్ గాంధీ ఒక్కొక్కటిగా వివరాలతో

మిగతా 2 లో...



# విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 1077 టోల్ కంట్రోల్ నెంబర్ ఏర్పాటు
- మహబూబాబాద్, వరంగల్ జిల్లాలో కురిసే వర్షాలను నిరంతర పర్యవేక్షణ
- విపత్తుల నిర్వహణపై ఎస్డిఆర్ఎఫ్

**పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు.గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు.పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో

మిగతా 2 లో...

# ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ లో చిన్నారులకు ప్రశంస పత్రాలు ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్ (ప్రజా జ్యోతి)** వేసవికాలంలో చిన్నారులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని ఉద్దేశం తోటి, ఇంగ్లీష్ భాష పట్ల ఎక్కువ ప్రావీణ్యం చూపించాలని, ఇంగ్లీష్ రావటం వలన భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితిని ఎదుర్కొనే అవకాశాలు ఉంటాయని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి ఆధ్వర్యంలో ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ చిన్నారులకు అందజేశారు. ఈ ఈ స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకున్న విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రశంస పత్రాలు ఆమె అంద జేశారు. ఆమె మాట్లాడుతూ ఇంగ్లీష్ 45 రోజులు నేర్పించడం వల్ల చిన్నారులకు పాషా ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఎంతో మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాదె చెన్నారావు,కమల్ పాషా, గొల్లమారి రామ్మోహన్ రెడ్డి, జొన్నలగడ్డ రాజు, సాయి వెంకట ప్రసాద్,జొన్నలగడ్డ రవి,రజిత,రాణి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం ఎమ్మెల్యే రాగమయి




(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. పార్టీ ఏర్పడి,ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తక్కువ కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందిస్తున్నామని,ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆమె తెలియజేశారు. అనంతరం జై బాపూ, జై సంవిధాన్ ,జై భీమ్ 6వ వార్డు ర్యాలీ చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో కష్టపడి రాజ్యాంగాన్ని ఏర్పాటు చేశారని, కొంతమంది వారి స్వార్థం కోసం రాజ్యాంగాన్ని సవరణ చేసే ఉద్దేశాలు ఉన్నాయని, దాని వలన నిరుపేదలకు నష్టం వాటిల్లుతుందని, రాజ్యాంగాన్ని మార్చుకుండా ఉండడంతో ఎంతోమందికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కమల్ పాషా, మానుకోట ప్రసాద్ గఫార్ రఫీ యునిస్ రామారావు షరీఫ్, చల్లగుండ్ల కృష్ణయ్య, తోట సుజలా రాణి, దూదిపాళ్ల రాంబాబు, కొప్పుల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ నూతన మహిళా సంఘాల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి...)

పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సమీక్షలో సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ,ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు.10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చోరువ చూపాలని సీఎస్ సూచించారు.పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు.2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్లు స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే బడ్జెట్లో జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి...)

చెబుతుంటే మొదట నవ్వారు.. ఇప్పుడు తెలంగాణ మోడల్ దేశానికే దిక్సూచిగా మారిందని తెలిపారు. ఇది తెలంగాణ ప్రజల విజయం అని పేర్కొన్నారు.రాష్ట్ర జనాభాలో ఉన్న బీసీల సంఖ్యను కుల సర్వే చేసి తద్వారా వనరులు, సంపద, పాలన అధికారాల్లో అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఆమె ఇచ్చారని గుర్తు చేశారు.ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రసంగాన్ని తానే ట్రాన్సలేషన్ చేశానని సీఎం గుర్తు చేశారు.బీసీ కుల గణన తెలంగాణ నుంచే మొదలుపెడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎంగా తను యావత్ క్యాబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించి శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టామని తెలిపారు.ప్రణాళిక శాఖను చూస్తున్న తాను 50 రోజుల రోజుల్లోనే ఒక చిన్న పొరపాటు లేకుండా విజయవంతంగా సర్వే పూర్తి చేసి దేశ చరిత్రలోనే ఓ రికార్డు సృష్టించామని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక ఏ రాష్ట్రంలో కుల గణనకు ఎవరు సాహసం చేయలేదని తెలిపారు, కుల సర్వే ప్రారంభించిన మొదట్లో చాలా పొరపాట్లు జరుగుతాయి, పట్టుకుందామని చాలామంది చూశారు కానీ సర్వే కార్యక్రమాన్ని మా మంత్రి వర్గం ప్రతిష్టాత్మకంగా భావించి అనేక రాష్ట్రాల్లో తిరిగి ఎలాంటి పొరపాటు లేకుండా బీసీ సర్వేను పూర్తి చేసామని తెలిపారు. ప్రతి 150 ఇళ్ళను ఒక బ్లాక్ గా గుర్తించి, ప్రతి బ్లాక్ కు ఒక ఎనిమరేటర్, ప్రతి మండలానికి ఒక ఇంచార్జ్, జిల్లాకు అదనపు కలెక్టర్ ఇన్చార్జి, వీరందరిపై కలెక్టర్ పర్యవేక్షణ, ప్రతిరోజు 10 ఇళ్లకు మించి సర్వే చేయవద్దని ప్రభుత్వ యంత్రాంగానికి ఆదేశించి శాస్త్రీయంగా సర్వేను పూర్తి చేసినట్టు తెలిపారు.ఏడాది లోపలలోనే గౌడ సంఘ భవనం నిర్మాణం పూర్తి చేసుకోవాలని, ఇక్కడే నిరుద్యోగులకు ఒక కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయిస్తామని, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏడాదిలోపే ఏర్పాటు చేసుకోవాలని డిప్యూటీ సీఎం గౌడ సంఘ నాయకులను కోరారు. ఈ కార్యక్రమాలకు కావలసిన సహకారాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందిస్తుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని అద్భుతంగా ఎదిగే ప్రాంగణంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం కోరారు.చైతన్యానికి మారుపేరు, బలహీన వర్గాలకు పుట్టినిల్లు ఖమ్మం జిల్లా అని డిప్యూటీ సీఎం తెలిపారు. ధీరోదాత్తుడైన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని బలహీన వర్గాలు స్ఫూర్తిని పొందాలి అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న వరంగల్ జిల్లాకు 40 కిలోమీటర్ల దూరంలో సామాన్య కుటుంబంలో జన్మించి సమాజాన్ని ప్రభావితం చేశారని తెలిపారు. వరంగల్ నుంచి మొదలుపెడితే గోల్కొండ వరకు అనేక కోటలను కొల్లగట్టి స్వాధీన పరుచుకుని పరిపాలన సాగించారని, బలహీన వర్గాలు కూడా పాలించగలవు అని పాపన్న సమాజాన్ని ప్రభావితం చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. మెట్ కాఫ్ అనే చరిత్రకారుడు పాపన్న జీవిత చరిత్రను వెలికి తీశాడని తెలిపారు.



# విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 1077 నెంబర్ తో ఏర్పాటు చేశామని అన్నారు. 380 మంది సామాన్య ప్రజలకు శిక్షణ అందించి ఆపద మిత్రలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామ స్థాయిలో ఆపద మిత్రలు, పంచాయతీ కార్యదర్శి, విద్యుత్, నీటి పారుదల శాఖ, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్ లతో డిజాస్టర్ టీం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బృందాలను ఏర్పాటు చేసినట్లు, రాబోయే బుధవారం నాడు మాక్ డ్రిల్ వంటి కార్యక్రమం నిర్వహించి విపత్తు సమాచారం క్షేత్రస్థాయికు చేరుతుందో లేదో పరిశీలిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో గజ ఈతగాళ్ళను గుర్తించామని, మండలంలో అవసరమైన బోట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడుతున్నట్లు కలెక్టర్ అన్నారు.గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను, ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తిస్తున్నామని, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు నేరుగా జిల్లా కలెక్టరేట్ నుంచి కాంటాక్ట్ అవుతామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు అవసరమైన పరికరాలు, సేఫ్టీ మేటీరియల్, ఇతర అంశాలపై సమాచారం అందిస్తే వాటిని అందుబాటులో పెడతామని తెలిపారు.విపత్తు సమయంలో వినియోగించే పరికరాలు ముందుగా వాడి మనకు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం సభ్యులు ఖమ్మం జిల్లాలో గతంలో అధికంగా వచ్చిన వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు కూడా కొంత అవగాహన కల్పించాలని అన్నారు.కొత్తగూడెం 6వ బెటాలియన్ అధికారి డి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ★ 98 మంది వరకు రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ పట్ల శిక్షణ పొందారని, వీరికి అవసరమైన పరికరాలపై జాబితా అందిస్తామని అన్నారు. విపత్తు సమయంలో వచ్చి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ , ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం అసిస్టెంట్ కమాండెంట్ డి. శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ. లు శ్రీవాస్తవ్, శ్రీకాంత్, సురేష్, ఆర్.ఐ. జానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**స్థానిక ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం కాల్వ ఒడ్డులోని హిందూ స్మశాన వాటిక నిర్వహణ కమిటీ ఖమ్మం మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో తమకు చెందిన 14 షాపులను తొలగించారని, వీటి ద్వారా వచ్చే ఆదాయంతో మధ్యాహ్న భోజనం, ఐ బ్యాంక్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, దయచేసి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన పగడం దేవకర్మ తాము కరోనా సమయం నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనను నేడు విధుల నుంచి తొలగించారని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కోణిజెర్ల మండలం కంకణాల నవ్య తాను ఎస్సి మాదిగ కులానికి చెందినానని,ఇటీవల 10వ తరగతి ఉత్తీర్ణత సాధించానని, గురుకుల పాఠశాలలో ఇంటర్ చదివేందుకు ప్రవేశ పరీక్ష లో ఏ+ గ్రేడ్ వచ్చిందని తనకు హైదరాబాద్ లో సీట్ వచ్చిందని, ఖమ్మం జిల్లాలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ సీటు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన ఎల్.సుగుణ తన భర్త ఎల్. ముత్తయ్య 2010లో మరణించారని, గతంలో తమకు ఆపద్బాంధు పథకం మంజూరు అయిందని, దానిని వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వారంలో పరిష్కారం అయ్యేలా చూడాలి

- ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ శ్రీజ





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** సోమవారం ప్రజావాణి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో(ACLB) ఇన్చార్జి కమిషనర్ డాక్టర్ శ్రీజ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని ఈరోజు వచ్చిన దరఖాస్తులను ఈ వారంలోని పరిష్కారం అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రకాష్ నగర్ నుంచి కృష్ణమూర్తి అనే అర్జీదారుడు తమ యొక్క ఇంటి పన్ను లో పేరు తప్పుగా ఉంది అది సరి చేయమని అర్జీ ఇవ్వగా అది సంబంధిత ఆర్ ఐ కి అందజేసి పరిశీలించి పరిష్కరించాలని అన్నారు.రాపర్తి నగర్ – 2 లో నివాసం ఉంటున్న ఎ.సత్యనారాయణ ఇంటికి నీళ్ల కనెక్షన్ కి ప్రతి సంవత్సరం నీటి పన్ను కడుతున్న కూడా పెండింగ్ చూపిస్తున్నది ఒకసారి పరిశీలించి పన్ను అలా రాకుండా సరిచేయాలని చెప్పి అర్జీ ఇవ్వగా ఆ సమస్యను ఇంజనీరింగ్ మరియు రెవెన్యూ అధికారులు పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. శ్రీనివాసచారి బురాన్ పురం అద్దె ఇంట్లో ఒక గదిలో ఉంటున్న మాకు ఇద్దరు ఆడపిల్లలు మా కుటుంబ పోషణ చాలా ఇబ్బందిగా ఉంది గత ప్రజాపాలన కార్యక్రమంలో మాకు ఇందిరమ్మ ఇల్లు కావాలని అర్జీ పెట్టుకున్నాము మొన్న మేము ఇంట్లో లేని రోజు ఇందిరమ్మ ఇళ్ల సర్వేకి వచ్చారు అందువల్ల వెరిఫికేషన్ కాలేదు మరల మా ఇంటికి వెరిఫికేషన్ కి పంపించగలరని అర్జీ ఇవ్వగా ఆర్ ఓ ని పరిశీలించారని అర్జీని ఆర్ ఓ కి ఇచ్చారు.నా యొక్క ఆధార్ కార్డు గుర్తింపు కార్డు అన్నిటిలో పేరు ఓట్ల సీతమ్మ ఉగాది ఇంటి పనులు కట్ల సీతమ్మగా తప్పు నమోదు అయింది అర్జీని సంబంధిత ఆర్ ఐ కి అందజేసి వెరిఫికేషన్ చేయాలని అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో డిపార్ట్మెంట్ హెచ్వోడీస్ అందరూ పాల్గొనడం జరిగింది.

## ఎంపీ వద్దిరాజును సన్మానించిన ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ప్రముఖులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ప్రముఖులు శాలువాతో సత్కరించారు.ఇనుగుర్తిలో ఈనెల 3వతేదీన రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పిన విషయం తెలిసిందే.విగ్రహావిష్కరణ,ఆ తర్వాత జరిగిన సభ విజయవంతమైన నేపథ్యంలో సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, గౌరవాధ్యక్షులు గుజ్జునూరి బాబురావు,బేతమల్ల చంద్రయ్య,గుజ్జునూరి వెంకన్న,తమ్మడపల్లి యాదగిరి,కోశాధికారి గోపాన్ దాస్ కృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## కాంగ్రెస్ హాయంలోనే సొంతింటి కల నెరవేరుతుంది

- కోరట్ల గూడెంలో ఇందిరమ్మ గృహాల పట్టాల పంపిణీ

**నేలకొండపల్లి, జూన్ 9 ప్రజా జ్యోతి :**కాంగ్రెస్ హాయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో ఇందిరవ ఇళ్ల లబ్దిదారులకు సోమవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లా డారు... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాయ మాటలతో పబ్బం గడిపిందని అన్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వినర్ బచ్చలకూరి నాగరాజు,కొత్తపల్లి సుబ్బయ్య, మార్తి వెంకటరామయ్య,మార్తి సావిత్రి ,మాజి సర్పంచ్ జ్యోతి–మైసయ్య, మార్తి కోటి, బాజా శ్రీనివాస్,కణతాల లీలావతి,షేక్ సమీనా, షేక్ సైదా,మహబూబ్ పాషా, లాల్ పాషా,షేక్ భాషా, దామోదర్,రవితేజ, షాజాహాన్,జూలూరి రాము, మార్తి శ్రీకాంత్, పాల్గొన్నారు.



## అన్నారుగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



**తల్లాడ, జూన్ 9 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల సొంతింటి కలను తీర్చాలనే నేపథ్యంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను సోమవారం లబ్ధిదారులకు అందించారు. గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులు గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, పొన్నం కృష్ణయ్య, దుగ్గినేని వెంకటయ్య చేతుల మీదుగా అందించారు. గ్రామంలో సుమారు 40 మంది పేదలకు పట్టాలు అందిం చారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు, లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలను త్వరత గతిన పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోవిందు సురేష్, గోగుల రాఘవ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుంది

- సీఎం రేవంత్ రెడ్డి మంత్రి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం
- టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య




**నేలకొండపల్లి, జనవరి 9 ప్రజా జ్యోతి :** దివ్యాంగుల కు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీ.వీ. చలమయ్య పేర్కొన్నారు. 40శాతం కలిగిన ప్రతీ దివ్యాంగులకు పరికరాలను అందించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం ప్రకటిస్తూ సోమవారం సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గత పాలకులు దివ్యాంగులకు 80శాతం ఉంటేనే పరికరాలు అందించే వారని అన్నారు. కానీ నేటి ప్రభుత్వం 40 శాతం ఉంటే ప్రతీ దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, బ్యాటరీ వాహనాలు, వీల్ చైర్స్ తదితర పరికరాలు అందించేందుకు జీవో తీసుకొచ్చారని అన్నారు. దివ్యాంగులు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, కుక్కల హనుమంతరావు, గండు జానయ్య, సంఘం నాయకులు భాస్కర్రావు, కొరివి వీరన్న. బాలయ్య, పుల్లయ్య, రమణచారీ, బ్రహ్మం, తిరపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు త్రాగిన వ్యక్తి మృతి

**కారేపల్లి, జూన్ 9, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం సీతారాపురం కు చెందిన మన్నిడి ఉమాకర్(35) మనస్థాపంతో ఆదివారం పురుగు మందు త్రాగగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం ఉమాకర్ భార్య కొన్నేళ్ల క్రితం మృతి చెందింది. ఒంటరిగా ఉంటున్న మృతుడు మద్యానికి బానిసైనాడు. జీవితంపై విరక్తి చెందిన ఆయన ఆదివారం పురుగు మందు త్రాగాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు అతనిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించగా సోమవారం మృతి చెందాడు. దీనికి సంబంధించి తండ్రి వెంకటనారాయణ ఇచ్చిన పిర్యాదు మేరకు కారేపల్లి అదనపు ఎస్సై కోడె త్రాచు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిప్పర్ కిందకు దూసుకెళ్లిన వీఆర్ఏ

- తీవ్ర గాయాలు...ఖమ్మం తరలింపు.




**నేలకొండపల్లి, జూన్ 9 ప్రజా జ్యోతి :** విధి నిర్వహణ కోసం వెళ్తుండుగా... వీఆర్ఏ ప్రమాదవశాత్తు ఓ టిప్పర్ కిందకు దూసుకెళ్లాడు... తీవ్ర గాయాలు కావటంతో ఖమ్మం తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన గ్రామ రెవిన్యూ సహాయకులు (వీఆర్ఏ) పర్వత రాముడు తహశీల్దార్ కార్యాలయం కు విధి నిర్వహణ లో భాగంగా టీవీఎస్ (ఎక్స్ ఎల్) పై వెళ్తున్నారు. స్థానిక పవర్ ప్లాంట్ సమీపంలో మూలమలుపు వద్ద ఓ టిప్పర్ రివర్స్ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో టిప్పర్ కింద కు దూసుకెళ్లింది. తృటిలో పెనుప్రమాదం తప్పింది. అటు గా వెళ్తున్న బాటసారులు గమనించి కేకలు వేయటంతో టిప్పర్ డ్రైవర్ అప్రమతం కావటంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. తీవ్ర గాయాలైన రాముడు ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహనసదస్సు



**కారేపల్లి,జూన్ 09,ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు ఎంపీడీవో జి. సురేందర్,ఎంపీఓ.ఎం.రవీంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏఈ.నాగేందర్ లు అవగాహన సదస్సు నిర్వహించారు.సింగరేణి క్లస్టర్ రైతు శిక్షణ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సోమవారం సమావేశము నిర్వహించారు.లబ్ధిదారులకు,సుతారి మేస్త్రీలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏఈ నాగేందర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన వారు వీలైనంత ఇంటి నిర్మించే స్థలాన్ని ముందు చదును చేసి సిద్ధంగా ఉంచాలని..త్వరగా ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు.నిర్దేశిత కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు.తాము సూచించిన కొలతలకు అదనంగా ఇంటిని నిర్మిస్తే బిల్లుల్లో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్రరావు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో సామాజిక న్యాయం పాటించిన ముఖ్యమంత్రికి ధన్యవాదములు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మంత్రివర్గంలో సామాజిక న్యాయం పాటించి మంత్రివర్గంలో మాలల ముద్దుబిడ్డ చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ గడ్డం వివేక వెంకట స్వామికి విద్యాశాఖ మంత్రిగా ప్రకటించిన ముఖ్యమంత్ర ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వాది మాల మహానాడు మూమెంట్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రామారావు. ఈ కార్యక్రమంలో కొప్పులరామారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ మాల మహానాడు ముద్దుబిడ్డ అనునిత్యం పేదల ప్రక్షాళ ఉంటూ పేదల కోసం పోరాడుతూ పేదల పట్ల గౌరవం ఉంచుతూ అనునిత్యం పేదలకు సేవ చేస్తూ ప్రజలలో ఒకటిగా కలిసిమెలిసి తిరుగుతూ ఉన్న గడ్డం వెంకట వివేక స్వామికి ఈ మంత్రి పదవి వచ్చినందుకు మాల జాతి ఎంతో గర్వపడుతుంది. మాల జాతి కోసం పరితపించే గడ్డం వెంకట వివేక స్వామికి నా హృదయపూర్వక ధన్యవాదములు అని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య




- ఎంఈఓ జయరాజు

**కారేపల్లి,జూన్ 09,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేరవలసిన ఉచిత దుస్తులను సోమవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పంపిణీ చేశారు.స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించిన దుస్తులను ఐకెపి ఎపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జయ రాజు మాట్లాడుతూ..పాఠశాలలు పునః ప్రారంభం కాకముందే ఆయా పాఠశాలకు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని,పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలను సైతం కొన్ని పాఠశాలలకు అందజేసామన్నారు.మిగిలిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు పాఠశాల ప్రారంభంలోపు పంపిణీ చేస్తామన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, (ఏఎక్స్ఎల్ ల్యాబ్) ప్రభుత్వ పాఠశాలలో 50 మంది విద్యార్థుల సంఖ్య దాటిన ప్రతి పాఠశాలలో 5 కంప్యూటర్లతోపాటు కంప్యూటర్ టీచర్ని నియమించి కంప్యూటర్ విద్యను విద్యార్థులకు అందజేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం కోసం బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారన్నారు.వీటితోపాటు మధ్యాహ్న భోజనముపథకం సైతం ఉన్నందున విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు.ఈ కార్యక్ర మం లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్,కేజీబీవీ పాఠశాల ఎస్ఓ జి.ఝాన్సీ సౌజన్య,ఉపాధ్యాయులు లక్ష్మణ్, రామకోటి,శ్యామలాల్,ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోతిలాల్,సీఆర్పీలు,ఐకెపి సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ

- జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ



**తిరుమలాయపాలెం, జూన్ 9, ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండల పరిధిలోని తాళ్ళచెరువు గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 10 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇద్దరమ్మ ఇల్లు రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుస్తుందని, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూరాలని వారు కృషి చేస్తున్నారని ఇప్పటికే మండలాల్లో ఉన్న ప్రతి ఒక్క గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, మద్దలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్, తాటికొండ కిరణ్, గొల్ల లింగయ్య, నాగేశ్వరరావు, రంగా, సిరిగద్దే ఉపేందర్, పూర్ణచంద్రరావు, విన్నం సుధాకర్ రెడ్డి, మిర్యాల విక్రం రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, గుగ్గిళ్ళ అంబేద్కర్, షేక్ సైపుద్దీన్, గోగులోతు గణేష్, యువజన నాయకులు సురేష్, జడల రమేష్, సోమనబోయిన మహేష్, తిమ్మిడి వెంకట్, జాల కిరణ్, లంజపల్లి శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం

- తుంబురి దయాకర్ రెడ్డి, చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, జూన్ 9, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, పాపాయిగూడెం, ఎదుల చెరువు, తెట్టెలపాడు, తిప్పారెడ్డిగూడెం, పాతర్లపాడు, బీరోలు, జూపెడ, మేడిదపల్లి, కాకరవాయి గ్రామలలో ఇటీవల చనిపోయిన మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిబుల్ ట్రస్ట్ తరుపున రూ. 10వేల రూపాయాల ఆర్థిక సహాయాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి వారితో పాటు పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి, మద్దలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, మండల నాయకులు ఉన్నం రాజశేఖర్, తాటికొండ కిరణ్, గొల్ల లింగయ్య, సిరిగద్దే ఉపేందర్, విన్నం సుధాకర్ రెడ్డి, మిర్యాల విక్రం రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, గుగ్గిళ్ళ అంబేద్కర్, షేక్ సైపుద్దీన్, గోగులోతు గణేష్, యువజన నాయకులు సురేష్, జడల రమేష్, సోమనబోయిన మహేష్, తిమ్మిడి వెంకట్, చామకూరి శ్రీనివాస్, రావూరి యాకుబ్రావ్, షేక్ సలీం, జానీ, పుసులూరి సురేష్ కుమార్, జాల కిరణ్, సాయి, గూడూరు, ఉపేందర్, గడ్డికొప్పుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపం బోనాలు

- బి.ఆర్.ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం, జూన్ 9, ప్రజా జ్యోతి :** గంగమ్మ తల్లి బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమని కొప్పుల ఉపేందర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో సోమవారం గంగమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతిరూపమని, ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగాపురం బాలకృష్ణ, బసవ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం గంగమ్మ తల్లికి నైవేద్యాన్ని సమర్పించుకున్నారు.

# భూభారతి చట్టంతో రైతు భూమికి పూర్తి హక్కు ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ,జూన్09,ప్రజా జ్యోతి:** భూభారతి చట్టంతో రైతుల భూములకు పూర్తి స్థాయిలో హక్కు ఉంటుందని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. సోమవారం రైతు సదస్సు కార్యక్రమం ను కాకర్లపల్లి లో ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ఆమె హాజరై, అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని నూతనంగా ప్రవేశపెట్టిందని, దీని ద్వారా రైతులు భూమి ఒక ఇంచు భూమి ఉన్న ఆన్ లైన్ లో ఖచ్చితంగా ఉంటుందని, రైతులకి గత ప్రభుత్వంలో ధరణి సైట్ తోటి ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఇప్పటివరకు ఆల్ లైన్ అవక ఇబ్బందులు పడుతున్నారని, డాక్యుమెంట్స్ కరెక్ట్ గా లేకపోతే రైతులకు ఇబ్బందిగా ఉంటుందని ఉద్దేశంతోటి భూభారతి చట్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు లు రైతుల రక్షణ కోసం కొత్తగా చట్టాన్ని రూపొందించారు రైతులకు పూర్తి భరోసా ఉంటుందని అన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూమిపై హక్కు సాధించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ,ఆర్ ఐ జానీమియా, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, కంచర్ల రమేష్, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,గాదె చెన్నారావు, కమల్ పాషా, రైతులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగ సాధన ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చు



**పెనుబల్లి, జూన్ 09, (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర ఉన్న ఆయుష్ ఆరోగ్య మందిర్ నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సంబరాలలో భాగంగా 12వ రోజు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సమక్షంలో ఆశా వర్కర్లకు,ఏ.ఎన్.ఎం.లకు గ్రామ ప్రజలకు, యోగా మాస్టర్ రామకృష్ణ సోమవారం యోగ పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు, ఏ.ఎన్.ఎం, ఆశా వర్కర్లు హాజరు కావాలని కోరడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాల ని రామకృష్ణ తెలిపారు. యోగ మాస్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజు ఎవరైతే యోగ సాధన చేస్తారో వారిలో రోగనిరోధక శక్తి పెరిగి, శరీరం దృడంగాను, మనసుకి ప్రశాంతం గాను, ఆధ్యాత్మిక జీవన విధానంలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోలమ్మ, అలేఖ్య, ఏఎన్ఎమ్ రాణి, ఇష్రత్ బేగం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచుటకై కృషి చేయడం అభినందనీయం




**బోనకల్,జూన్ 09, (ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచుటకై టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమం అభినందనీయమని బోనకల్ మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య అన్నారు. సోమవారం నాడు టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల్లో నమోదు శాతం పెంపుదలకై టీఎస్ యుటిఎఫ్ ప్రచార కార్యక్రమాన్ని , బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ బడులలో నమోదు శాతం పెంచి పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో అందరిదని అందరం కలిసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం అని అన్నారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న ఉచిత విద్యను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఇప్పటికే ఉచిత యూనిఫామ్ ,పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు చేరవేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి తమ వంతు సహకారం అందించాలని అన్నారు. ఉపాధ్యాయులు వారి వారి పరిసర ప్రాంతాల్లో ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న అనేక ఉచిత సౌకర్యాలను ప్రచారం చేసి అత్యధిక మంది విద్యార్థులు నమోదు అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ,జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, కోశాధికారి జిల్లా కోటయ్య, ఉపాధ్యక్షులు పి గోపాల్ రావు, మండల కార్యదర్శులు కె నిర్మల, కే సురేష్, ఆల్వాల నాగేందర్, మండల ఆడిటర్ పి నర్సింహారావు, యు గంగాభవాని, నరేంద్ర సింహ,యుటిఎఫ్ సీనియర్ నాయకులు బి నరసింహారావు, నాగ మహేష్, బానోతు రమేష్, గోసు శ్రీనివాసరావు, సానం ప్రసాద్, సత్యానందం, ప్రశాంత్, గంగుల పావని, మౌనిక, స్వరూప రాణి,గీతా దేవి,బి వెంకన్న, హరి రేఖం శ్రీనివాసరావు, కే సురేష్, రామకృష్ణ,పడిగల రవి,ఐ.జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విఎం బంజరలో ఘోర రోడ్డు ప్రమాదం

- విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పంచాయతీ కార్యదర్శి
- హెల్మెట్ ఉన్నా.. దక్కని ప్రాణాలు





**పెనుబల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండల కేంద్రంలోని విఎం బంజర్ లో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండల పరిధిలోని రామచంద్రరావు బంజర గ్రామ కార్యదర్శి బాణోత్ సోనాలి తన స్కూటీ పై స్వగ్రామం అయిన కల్లూరు లక్ష్మా తండా నుండి విధి నిర్వహణలో భాగంగా రామచంద్రరావు బంజర గ్రామనలో పాల్గొనడానికి వస్తుండగా విఎం బంజర నందు ఖమ్మం రోడ్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఖమ్మం నుండి సత్తుపల్లి వైపు వెళ్ళు పైపుల లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో బాణోత్ సోనాలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం జరిగిన సమయంలో మహిళ హెల్మెట్ ధరించే ఉన్నది, అయినా ప్రాణాలు దక్కలేదు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద చర్యలను ఖండించాలి...!

- డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు: గాలి వెంకటాద్రి




**పెనుబల్లి, జూన్ 09, (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో రెండోవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో రెండవ రోజు మతం – మతోన్మాదం,క్లాస్ ను డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు గాలి వెంకటాద్రి బోధించారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, ఏజెండాలను ముందుకు తీసుకొస్తూ, ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని, మతాల పేరుతో ఏర్పాటు వాదాన్ని సృష్టిస్తున్నారని, దేవుడు పేరుతో బిజెపి తన ప్రచారాన్ని ముందుకు తీసుకుపోతుందని, ఈ అంశాల పైన ఆయన మాట్లాడారు. పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల పని పద్ధతులు అంశం పైన సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ పెనుబల్లి మండలంలో విస్తృతంగా పెరగాలని, గ్రామ శాఖలో బలోపేతం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ కమిటీల ద్వారా పార్టీని బలోపేతం చేసేదానిలో భాగస్వాములు కావాలని, ప్రజా సంఘాల నిర్మాణాన్ని పని పద్ధతుల్ని నిర్మాణవ్యతంగా ముందుకు తీసుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. కర్తవ్యాలు పార్టీ ముందున్న బాధ్యతలు. సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు బోధించారు. జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందించాలని కల్తీ లేని విత్తనాలు అందుకోవాలని, రైతు రుణమాఫీని రెండు లక్షలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రైతు భరోసా రాని పేద రైతులకు తక్షణమే రైతు భరోసా సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు,సిపిఎం సత్తుపల్లి డివిజన్ కమిటీ సభ్యురాలు మిట్టపల్లి నాగమణి, సిపిఎం పెనుబల్లి మండల కమిటీ సభ్యులు చిమట విశ్వనాథం, నల్లమల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు, తడికమల్ల చిరంజీవి, కంటే సత్యం, చిలక రామచంద్ర, గుడిమెట్ల బాబు, రాజినేని మంగమ్మ, బి ప్రసాద్, తాండ్ర రాజేశ్వరరావు, చిట్టి మొదల కృష్ణ, కుంజ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సత్తుపల్లి డివిజన్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి: శీలం సత్య నారాయణ రెడ్డి



**పెనుబల్లి, జూన్ 09 (ప్రజాజ్యోతి):** సత్తుపల్లి డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పెనుబల్లి మండల కేంద్రంలోని వి ఎం బంజర్ సిపిఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జూన్ 14, 15 ,16 తేదీల్లో తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో గ్రామంలో ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో పార్టీ డివిజన్ స్థాయి క్లాసులు నిర్వహించబడతాయన్నారు. 14 వ తారీకు తీర్మానం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు బోధిస్తారని, సాయంత్రం పార్టీ కార్యక్రమం విశిష్టత పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గ వీటి సరళ బోధించనున్నారని, 15 ఉదయం పార్టీ నిర్మాణం పని పద్ధతులు సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, సాయంత్రం రాజకీయ అర్థశాస్త్రం ఆర్థిక విధానాలను సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, 16న మతం మతోన్మాదం క్లాసును జిల్లా విద్యా విభాగం బాధ్యులు బోడపట్ల రవీందర్, సాయంత్రం కర్తవ్యాలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ బోధించనున్నారని, ఈ రాజకీయ శిక్షణ తరగతులుకు మండల శాఖ కార్యదర్శులు తోపాటు తల్లాడ, కల్లూరు మండ లంలోని పార్టీ సభ్యులందరూ హాజరు కావాలన్నారు. తరగతుల ప్రాధాన్యతను గుర్తించి సమయాన్ని పాటించి సకాలంలో హాజరుకావాలని కోరారు.

# పంచాయతీ సెక్రెటరీ మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర సంతాపం



**సత్తుపల్లి జూన్09(ప్రజా జ్యోతి )** విధి నిర్వహణలో భాగంగా, విధులకు హాజరవుతున్న క్రమంలో లారీ ఢీకొని విలేజ్ సెక్రటరీ బానోతు సోనాలి (33) సంవత్సరాలు మృతిచెందడంపై సత్తుపల్లి శాసన సభ్యురాలు తీవ్ర సంతాపం తెలియజేశారు. సోమవారం ఆమె రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో వెంటనే సమాచారం తెలుసుకొని సంతాపం వ్యక్తం చేశారు. అతి చిన్న వయసులో మృతి చెందటం కుటుంబానికి తీరని లోటు అని అన్నారు.